పనులను వేగంగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే విజయుడు
- రూ. 3.50కోట్లతో కల్వర్టు పనులు ప్రారంభం

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అయిజ, మే 28: అయిజ–కర్నూల్ రోడ్డు మార్గంలో దర్గా సమీపంలో కొన సాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే విజ యుడు పరి శీలించారు. రూ. 3కోట్ల 50లక్షలతో చేప ట్టిన ఈ పనులు వేగవంతంగా నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని ఆర్ఎండ్‌బీ డీఈ సుభాశ్, ఏఈ అల్తాఫ్ అధికారులను ఆదేశించారు. అంత కుముందు పట్ట ణంలో కల్వర్టు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎన్నో సంవత్స రాలుగా ఇబ్బందులు పడు తున్న సమస్యలకు పరిష్కారం లభించినట్లు అయితుంద ని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్ మంలో బీఆర్ఎస్ నాయకులు ఎక్లాస్ పు రం నర్సిం హ్మారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సంకాపురం రాముడు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నర్సిం హులు, మాజీ స ర్పం చ్ మద్దిలేటి, భద్రయ్య, మాజీ ఎంపీటీసీ చిన్న రాములు, వెంకటేశ్ పాల్గొన్నా రు.

ఎల్‌వోసీ చెక్కు అందజేత

మండలంలోని మేడి కొండకు చెందిన ఖాజా ఆరోగ్య ఖర్చులకు గానూ రూ. 5ల క్షల ఎల్‌వోసీ చెక్కును బుధవారం ఎమ్మె ల్యే విజయుడు మండలంలో లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దగా పడుతున్న తెలంగాణ అన్నదాతలు

- జోరుగా పక్క రాష్ట్ర ధాన్యం కొనుగోళ్లు
- పట్టించుకోని ప్రభుత్వం



అధికారులతో,రైతులతో మాట్లాడుతున్న కుర్వ పల్లయ్య

అయిజ, మే 28: తెలంగా ణలో రైతుల కు మద్దతు ధరతో ధాన్యం కొను గోలు చే సేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగో లు కేంద్రాల్లో ఏపీ రాష్ట్రానికి చెందిన ధా న్యాన్ని కొను గోళ్లు చేస్తున్నారని ఇందులో కాంగ్రెస్ నాయకులు పాత్ర ఉందని బీఆర్ ఎస్వీ కుర్వ పల్లయ్య ధ్వజ మెత్తారు. బుధ వారం ఆయన మండలోని బైనపల్లి ధా న్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తెలంగాణ రైతుల వ డ్లు కాకుండా ఆంధ్రా నుంచి వచ్చిన ధా న్యాన్ని అధికారులు ఖరీదు చేస్తున్నారని సంబంధిత అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు కుర్వ పల్లయ్య పేర్కొన్నారు. స్థానిక రైతుల ధా న్యం రోజుల కొద్ది కేంద్రాల్లో నిల్వ ఉంచి పక్కరాష్ట్రం వడ్లు ఎప్పటికప్పుడు కొను గోలు చేస్తున్నారని ఆరో పించారు. తెలం గాణ రైతాంగం దగా పడుతున్నా రన్నారు. అధికారులు, అధికార పార్టీ నాయకులు పక్క రాష్ట్రం రైతులతో కుమ్మక్కై తెలంగాణ రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరో పించారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులు చొరవ చూపి తగిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

తాసీల్దార్‌గా మదన్ మోహన్‌గౌడ్ బాధ్యతల స్వీకరణ

గట్టు, మే 28 : గట్టు తాసీల్దార్‌గా మ దన్ మోహన్‌గౌడ్ బుధవారం బాధ్యతల ను స్వీకరించారు. నారాయణపేటకు చెంది న ఈయన జోగుళాంబ గద్వాల జిల్లాలో ఇదివరకు పనిచేశారు. ఈ సందర్భంగా మదన్ మోహన్‌గౌడ్ మాట్లాడుతూ రెవె న్యూ సమస్యల పరిష్కారం కోసం తనవం తుగా కృషిచే స్తానని చెప్పారు. అంతకు ముందు ఆయన రెవెన్యూ సిబ్బందితో స మా వేశమై పలు సూచనలు చేశారు.

చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేయాలి

- మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలయ్య డిమాండ్



మాట్లాడుతున్న మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు జిల్లా బాలయ్య

పెబ్బేరు, మే 28 : ప్రభుత్వం మత్స్య కారులకు పంపిణీ చేసే చేప పిల్లలకు బ దులు వారికి నగదు బదిలీ చేయాలని మ త్స్య కార్మిక సంఘం జిల్లా అధ్య క్షుడు బా లయ్య డిమాండ్ చేశారు. బుధవారం పె బ్బేరులో జరి గిన జిల్లా కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు. ప్రతి మత్స్య సొ సైటీకీ రూ. పది లక్షల చొప్పున నగదు చెల్లి స్తే ఈ డబ్బుతో నాణ్య మైన చేప పిల్లలను కొను గోలు చేసి సొసైటీలు లాభాలు పొం దు తాయన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు జూన్ 10న కలెక్టర్ కా ర్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే, జిల్లాలోని చెరువులు, కుంటలు కబ్జాలకు గురవుతు న్నాయని, దీనిని అరికట్టేందుకు రీ సర్వే చే సి హద్దులు ఏర్పరచాలన్నారు. 50ఏండ్లు నిండిన మత్స్యకారులకు పింఛన్ ఇవ్వాల ని, భూమి లేని వారికి మత్స్యబంధు ద్వా రా ఎకరాకు రూ.15వేలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. మత్స్య కార్మికు డు చని పోతే రూ.10లక్షల పరిహారం చెల్లిం చాలని బాలయ్య విజ్ఞప్తి చేశారు. కా ర్యక్ మంలో జిల్లా మత్స్యకార్మిక సంఘం గౌర వాధ్యక్షుడు ఆంజ నేయులు, ఉపాధ్య క్షుడు నిరంజన్, సహాయ కార్యదర్శి మహేశ్, నాయకులు కురుమూర్తి, ఆనంద్, నారా యణ, రాముడు, మద్దమ్మ పాల్గొన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది ఎన్టీఆర్

వనపర్తిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్ /గోపా ల్‌పేట/అమరచిం త/వడ్డేపల్లి, మే 28 : తెలు గువారి ఆత్మగౌ రవాన్ని నిల బెట్టింది నంద మూరి తారక రామారావు అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా మీ డియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నా రు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరిం చుకొని బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివా ళులర్పించారు. అలా గే గోపా ల్‌పేట మండల కేంద్రంలో టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి నిర్వ హిం చారు. అదే విధంగా ఆత్మకూర్, అమర చింత మండల కేంద్రాల్లో ఎన్టీఆర్ జయం తి సందర్భంగా నాయకులు ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాల వేసి నివా ళులర్పించారు వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మా జీ మున్సిపల్ వైస్‌చైర్మన్ రమేశ్‌గౌడ్, గంధం పరం జ్యోతి, బండారు కృష్ణ, నాగన్న యా దవ్, రమేశ్, ఎం.డీ గౌస్, గిరి, జోహెబ్, అరీఫ్, ప్రభాకర్, శంకర్, శ్రీను, రమేశ్, రాములు, కొండరాజు, శ్రీనివాస్ యాద వ్, గౌస్, లక్ష్మయ్య, చిన్నయ్య, బాల స్వా మి, రాంచంద్రయ్య, ద్వార క్వేర్ గౌడ్, వెం క టస్వామి, ఆంజ నేయులు ఆత్మకూర్ మా జీ సర్పంచ్ రాములు, నంద మూరి బాల కృష్ణ అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, టీడీపీ నాయకుడు అశో క్ కు మార్, తిరుపతయ్య గౌడ్, జూరాల రవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలు ఆందోళన చెందొద్దు

- ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెబ్బేరు, మే 28 : రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ ప్రభుత్వం కొను గోలు చేస్తుందని..ఈ విషయంలో అన్న దాతలు ఆందో ళన గురికా వొద్దని కలెక్టర్ ఆదర్శ సురభి భరోసా ఇచ్చారు. బుధవారం ఆయన శ్రీరంగాపురం మండలంలోని శేరిపల్లెలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అద నపు కలెక్టర్ వెంక ట్ఞేశ్వర్లుతో కలిసి తనిఖీ చేసి రైతులతో మాట్లా డారు. అలాగే, పెబ్బేరు తాసీల్దారు కార్యాయంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ నైరుతి రుతుపవనాలు రాష్ట్రానికి 15రోజులు ముందుగా రావడం వల్ల ఇబ్బందులు త లెత్తాయని చెప్పారు. అందుకే రైతులు కూడా పంట కోతలు త్వరగా పూర్తి చేసి, కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసే వరకు వడ్లు తడిపిపోకుండా టార్పాలిన్‌లు కప్పి ఉంచాలని సూచించారు. లారీల కొరత లేదని, తేమ శాతం 17వరకు ఉన్నా వెంటనే తూకం వేసి లారీల్లో ఎక్కించాలని కొను గోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. హమా లీ కొరత లేకుండా ధాన్యం తరలిం పులో వేగం పెంచాలన్నారు. జిల్లా లో మొదటి విడుతగా 1,120 ఇందిరమ్మ ఇండ్లు మం జూరి కాగా 475ఇండ్లకు మార్కవుట్ ఇచ్చామన్నారు. ఇందులో 210ఇండ్లకు మొదటి విడుత బిల్లులు చెల్లించామని ఆయన చెప్పారు. మిగి తావి త్వరగా గ్రౌండింగ్ అయ్యేటట్లు లబ్ధిదా రులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశిం చారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసు కోవాలని, శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పెబ్బేరు పట్ట ణంలోని రోడ్డు విస్తరణలో తొల గించాల్సిన ఇండ్ల యజ మానులకు నోటీసులిచ్చి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసర ఫాల అధికారి కాశీవిశ్వనాథ్, పెబ్బేరు తాసీల్దారు మురళి, ఎంపీడీవో రవీందర్, మున్సిపల్ కమిషనర్ అశో క్ కొడ్డి, ఎంపీవో రోజా తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలి

వనపర్తి టౌన్, మే 28: జూన్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రెండో విడుత భూ భారతి రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వ హిం చేందుకు సన్నద్ధం కావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్ట ఞేట్‌లో భూ భారతి రెవెన్యూ సదస్సులపై తాసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలకు అవగా హన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు రెం డో విడత భూ భారతి రెవె న్యూ సదస్సులు అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించా ల్సి ఉంటుందన్నారు. రెవె న్యూ సదస్సులో చేయాల్సిన పనులపై కలెక్టర్ వివరించా రు. జూన్ 3వ తేదీ నుంచి జరిగే రెవెన్యూ సదస్సుకు మండలం నుంచి రెండు బృందాలుఏర్పాటు చేసు కొని రెండు రో జులు ఒక గ్రామాన్ని సందర్శించి ఉదయం నుంచి సా యంత్రం వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. భూ భారతిపై ప్రజలకు అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను సాధ్యమైనంత వరకు అక్కడే పరిష్కరించాలని సూచించారు. సదస్సుకు పహణి, ఆర్‌వో ఆర్, ఇతర భూ రికార్డులు వెంట తీసు క్ఞెలని సూచించారు. పార్ట్ బీ కేసులు , ఆర్ఓఎఆర్ కేసులు తప్పకుండా పరిశీలిం చాలని సూచించారు. సక్సెషన్ , పెండింగ్ మ్యుటేషన్ వంటి కేసులు సాధ్యమైతే అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసు కోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో ప్రజలకు అవ గాహన కల్పించడమే కాకుండా ఎప్పటి నుంచో పెండిం గ్‌లో ఉన్న కేసులు పరిష్కారం కావాలని సూచించారు. భూ భారతి అమలుపైన కానీ షెడ్యూల్ విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే అడిగి నివృత్తి చేసుకోవాలని సూచిం చారు. సమా ఞేశంలో అదనపు జిల్లా కలెక్టర్ వెంక ట్ఞేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసీల్దార్లు, డీటీలు, ఆర్ ఐలు తదిత రులు పాల్గొన్నారు.

శేరిపల్లెలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 28 : రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిం చేందుకు అధికారులు, కంపెనీలు, ఆర్గనైజర్లు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో పత్తి విత్తన ఉత్ప త్తిపై వ్యవ సాయ శాఖఅధికారులు, సీడ్ కంపెనీలు, సీడ్ ఆర్గ నైజర్లతో సమన్వయ సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పత్తి విత్తనాలే ప్రధాన ఆదాయ మార్గం కావడంతో 30వేల ఎకరాల్లో సాగు కొన సాగుతూ 35వేల నుంచి 40వేల మంది రైతులు విత్తన ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. అధికారులు, సీడ్ ఆర్గనైజర్లు, సీడ్ కంపెనీలు సమన్వయంతో పనిచేసి రైతులకు మంచి దిగుబడి సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ ఏ డాది విత్తన ఉత్పత్తికి సంబంధించి కంపెనీలు తమ కార్యా చరణ ప్రణా ళిక అందజేయాలని సూచించారు. గతేడాది మొ త్తం విత్తన ఉత్పత్తి వివరాలతో పాటు ఎంత మంది రైతుల విత్తనాలు జీవోటీ పరీక్షలో ఉత్తీర్ణత అయిందో, ఎంత పరి మాణం విఫల మైందో వివరించిన జాబితాను అంద జేయా లని ఆదేశించారు. సీడ్ ఉత్పత్తి చేస్తున్న రైతులకు సీడ్ కంపె నీలు సాంకేతిక సాయం అందించాలని కలెక్టర్ చెప్పారు. ఎండ, భారీ వర్షాలు, తెగుళ్లు, వ్యాధుల వంటి కష్టకాల పరిస్థితుల్లో ఎలా వ్యవ హరించాలో కంపెనీలు క్రమం తప్పకుండా రైతులకు నిపుణుల సహకారంతో శిక్షణ ఇ వ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు అ మ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పత్తి విత్తనాల సాగు లో బాల కార్మికులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతిం చకూడదని అలాంటి ఘటనలు ఎదురైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో వ్యవ సాయశాఖ జాయింట్ డైరెక్టర్ జగ్గునా యక్, వ్యవ సాయశాఖ అధికారులు సక్రియానాయక్, సంగీతలక్ష్మి, రమేశ్ తదిత రులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గుర్రంగడ్డలో కొనుగోలు కేంద్రం పరిశీలన

గద్వాల రూరల్, మే 28 : సేకరించిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు జరిగేలా, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియన్ వేగ వంతం చేయాలని కలెక్టర్ సంతో ష్‌కుమార్ అన్నారు. మండ లంలోని గుర్రం గడ్డ ద్వీప గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. రైతుల ఆర బో సిన ధాన్యాన్ని పరి శీలించి, తేమ 17శాతం రాగానే కాంట వేసి మద్దతు ధరకు కొను గోలు చేసి మిల్లులకు తరలించాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 90వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి వంద కోట్ల రూపాయలను రైతుల అకౌం ట్లలో జమ చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన 48 గంటలలోపు రైతులకు నగదు జమ చేయాలని, మిగతా పదిశాతం ధాన్యాన్ని కూడా త్వరగా కొను గోలు చేయాలని తెలిపారు. కార్య క్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, ఏపీడీ నర్సింహులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

గద్వాలలో సురవరం ప్రతాప్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న రెడ్డి సేవా సమితి నాయకులు

బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం

గద్వాలటౌన్, మే 28 : బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతా ప్‌రెడ్డి అని రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వెంకట రాజారెడ్డి అన్నారు. సురవరం ప్రతా ప్‌రెడ్డి జయంతి వేడుక లను రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌మార్గ్‌లో గల ప్రతాప్‌రెడ్డి విగ్రహానికి ఆయనతో పాటు రెడ్డి సేవా సమితి నాయకులు పూల మాలలు వేసి నివా ళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల భాషా సంపన్నుడై మహోన్నత వ్యక్తి సురవరం మన జిల్లా వాసి కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఆయన ఆశ యాలను, ఆలోచనలను ఆచరించాల్సిన అవసరం ఉంద న్నారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి జిల్లా, మండల, మహిళా నాయకులు రంగారెడ్డి, శ్రీరాంరెడ్డి, చంద్ర శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రాధ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహితీ కిరీటం సురవరం

వనపర్తి టౌన్, మే 28: తెలంగాణ సాహితీ కిరీటం, గో ల్కొండ పత్రిక సంపాదకుడు, తెలంగాణ వైతా ళికుడు సుర వరం ప్రతాపరెడ్డి అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్ర కాశ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాలి టెక్నిక్ కళా శాల ఆవరణలో మహా నీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వ ర్యంలో సురవరం ప్రతాపరెడ్డి జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా రాజారాంప్రకాశ్ మాట్లా డారు.

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో..

తెలంగాణ సాహితీ సౌరభం సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకలను సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వ హించారు. బుధవారం సురవరం ప్రతాపరెడ్డి జయంతిని పురస్కరిం చుకొని జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివా ళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కవి పండి తుడు గిరిరాజాచారి, వ్యా ఖ్యాత నాయకంటి నర్సిం హార్య, మహా నీయుల స్ఫూర్తి సమి తి నేతలు గంధం నాగరాజు, కంటె నిరం జనయ్య, కావలి బాల స్వామి, కురుమయ్య, కృష్ణయ్య, వెంకటేశ్, రాంబాబు, చంద్ర శేఖర్, కొమ్ము వెంకటస్వామి, బీచుపల్లి, పర మేశ్వరా చారి, సత్యంచారి, రమేశాచారి, రెడ్డి సేవా సంఘం నేతలు కృపా కర్‌రెడ్డి, రాంరెడ్డి, మాణిక్యరెడ్డి, తిమ్మారెడ్డి, మధుసూ దన్‌రావు, ప్రెస్ క్లబ్ సభ్యులు బొలమోని రమేశ్, కొండన్న యాదవ్, విజయక్రాంతి, రాము, యాదిరెడ్డి, మహమ్మద్ ఖలీల్, దినేశ్, కుమార్, శేఖర్ యాదవ్, పురు షోత్తం, గోపా లకృష్ణ, తరుణ్, అంజి పాల్గొన్నారు.

కొత్తకోటలో సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం వద్ద వేడుకలు నిర్వహిస్తున్న రెడ్డి సేవా సమితి నాయకులు

కొత్తకోట మండలంలో..

కొత్త కోట, మే 28 : పాల మూరు ముద్దు బిడ్డ సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకలను కొత్తకోటలోని చౌరస్తాలో బుధవారం కొత్తకోట రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ బీసం చెన్న కేశవ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి హాజర య్యారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, బాబురెడ్డి, నరేం దర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మోహన్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జగన్, శాంతిరెడ్డి, బాలకృష్ణ, రాఘ వేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

పెద్దమందడి, మే 28 : ఫర్టి ళైజర్ దుకాణాల్లో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏవో సైదు లు యాదవ్, ఎస్సై శివకుమార్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామా ల్లోని ఫర్టి ళైజర్ దుకా ణాల్లో తనిఖీలు చేప ట్టారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు త్వ నిబంధనల ప్రకారం డీలర్లు నాణ్య మైన విత్తనాలను రైతులకు అమ్మాలని, నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. రైతులు లైసెన్స్ ఉన్న దుకా ణాల్లోనే విత్తనా లను కొను గోలు చేయాలని సూచించారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లా ఘణపురం, మే 28: నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో మల్లయ్య, ఎస్సై సురే శ్‌గౌడ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకా ణాలను బుధవారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాల్లో నకిలీ విత్తనాలు, ఎరు వులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. రైతులు దుకా ణాల్లో విత్తనాలు, ఎరువులు కొన్న ప్పుడు వాటికి రశీదులను తప్పకుండా తీసు కోవాలని, రై తులు మరిచిపో యినప్పటికీ రశీదులను దుకాణ యజమా ని తప్పకుండా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవ సాయ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

అమరచింత, మే 28 : రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్ర యించాలని, నకలీ విత్తనాలు అమ్మినా, అలాగే అధిక ధరలకు ఎరువులు, విత్తనాలను విక్ర యించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్సై సురేశ్, ఏవో అరవింద్ హెచ్చరించారు. బుధవారం ఎస్సై, ఏవో తమ సిబ్బందితో కలిసి పట్టణంలోని ఎరు వు దుకా ణాల్లో ఎరువులను, స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరి శీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలతో పాటు, పురుగు మందులను కొ నుగోలు చేసేందుకు వచ్చిన రైతులకు ఏ పంటకు ఏ మం దులను వాడాలో అవగాహన కల్పించాలన్నారు. నకిలీ మందులను రైతులకు అమ్మి వారిని మోసం చేస్తే కఠిన చర్యలు తీసు కోవడంతోపాటు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చ రించారు.

నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలి

మదనాపురం, మే 28 : రైతులకు నాణ్యమైన ఎరు వు, విత్తనాలు విక్ర యించాలని ఏవో గాయత్రి అన్నారు. బుధ వారం ఎస్సై శేఖర్‌రెడ్డి, ట్రైనీ ఎస్సై గోపాలకృష్ణతో కలిసి మం

మదనాపురం మండలంలో ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

పెద్దమందడి మండలంలో ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు చేపడుతున్న ఏవో, ఎస్సై

డల కేంద్రంలోని ఎరువులు దుకాణాలను తనిఖీ చేశారు. విత్తనాలు, పురుగు మందులు, ఎరు వు లైసెన్సులు వాటి గడువు తేదీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్‌పుట్ అమ్మకాలపై తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల స్టాక్ రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాలని సూచించారు. స్టాక్ బోర్డు ప్రదర్శించాలని, నకిలీ విత్తనాల అమ్మకాన్ని కఠినంగా నివా రించాలని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపర మైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొత్తకోట మండలంలో..

కొత్త కోట, మే28 : మండల కేంద్రంలోని విత్తన దుకాణా లను బుధవారం ఏవో జాస్మిన్, ఏఎస్సై రామకృష్ణతో కలిసి తని ఖీ చేప ట్టారు. రైతులు కొను గోలు చేసిన విత్తనాలు, ఎరు వులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. దుకా ణాల్లో నిల్వ చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. గడువు ముగిసిన ఉత్పత్తులు అమ్మకానికి ఉంచకూడదని, అ లా చేస్తే కఠిన చ్ఞెర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

కస్తూర్బాలో అడ్మిషన్లు ప్రారంభం

వడ్డేపల్లి, మే 28 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరో తరగతి, ఇంటర్ ఫస్టియర్ (ఎంపీసీ, బైపీసీ) ఇంగ్లిష్ మీడియం అడ్మిషన్లు ప్రారంభమ య్యాయని ప్రత్యేకాధికారి పద్మ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. బడి మధ్యలో మానేసిన బాలికలు, అనా థలు, తల్లిలేదా తం డ్రిని కోల్పోయిన వారు, దారిద్ర్యరేఖకు దిగు వన ఉన్న బాలికలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖా స్తుతో పాటు గా కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, బోన ఫైడ్ , రికార్డ్ షీట్, తల్లిదండ్రులు చని పోయిన ట్లుతే వారి మర ణధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు తదితర జిరాక్స్ ప్రతులు జతపర్చాలని తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ఇటిక్యాల, మే 28: ప్రస్తుత వాతావరణంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకా శముందని ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని మండల వైద్యాధికారి రాధిక సూచించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం మహి ళ ఆరో గ్యంపట్ల తీసు కోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. ముఖ్యంగా మహి ళ ప్రత్యేకదినాలలో పౌష్టికా హారం తీసు కోవడం, బరువు పనులు చేయకుండా ఉండటం, వ్యక్తి గతంగా పరి శుభ్రతను పాటిం ఞేం చేయాలన్నారు. అలాగే మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో యోగా డేం నిర్వ హిం చారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

సీడ్ ఆర్గనైజర్ల మోసాలు అరికట్టాలి

ధరూరు, మే 28 : జిల్లాలో సీడ్ పత్తి రైతులను కంపె నీలు, ఆర్గనైజర్ల దోపిడీ నుంచి రక్షించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు గుడిసె గోవిందు డిమాండ్ చేశారు. ఈనెల 31వ తేదీన సీడ్ పత్తి రైతులపై ఆర్గనైజర్లు, కంపెనీలు మోసం చేస్తున్న విషయంపై కలెక్టర్‌కు వినతి